క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి


కలెక్టర్‌కు బొకే ఇస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నల్లగొండ: కలెక్టర్ సి.నారాయణరెడ్డిని శనివారం ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కట్టంగూర్ : కట్టంగూర్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఆర్ ఎన్‌జే కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కట్టంగూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని ముత్యాలమ్మగూడెం, కల్మెర, దుగినవెల్లి, బొల్లేపల్లి గ్రామాలకు సరఫరా ఉండదని,తెలిపారు.

ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

మర్రిగూడ : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేక అధికారిణి జ్యోతి శనివారం తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు నేరుగా పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

పుస్తకాలు పంపిణీ


విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న సుధాకర్

చండూరు(గట్టుప్పల్): బీఎస్ఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 100 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలను ఆ ఫౌండేషన్ చైర్మన్ బానవాత్ సుధాకర్ నాయక్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


నగదు అందజేస్తున్న గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో అనారోగ్యానికి గురైన పలువురికి గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి సమకూర్చిన నగదును శనివారం ఆ ట్రస్ట్ సభ్యులు అందజేశారు. గ్రామంలో అనారోగ్యానికి గురైన దుబ్బగోపాల్, జనపాల మహేష్, అశీర్వాదానికి రూ.ఐవేల చొప్పున మర్రి గోపాల్‌కు రూ.10వేల నగదును ట్రస్ట్ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోనేటి యాదగిరి, చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, పల్లపు బుద్దుడు, పట్ల జానార్దన్, జనపాల శ్రీను పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

శాలిగౌరారం: మండలంలోని మాధారంకలాన్ గ్రామానికి చెందిన మామిడి సైదులు ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న 1996–97 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన స్నేహితులు రూ.16 వేలు జమచేసి శనివారం సైదులు కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో అనంతుల సత్యనారాయణ, సయ్యద్ రహీం, బొడ్డు సైదులు, గంగాదర రమేష్, కందుకూరు రాములు, రాజు, యాదయ్య పాల్గొన్నారు.

'అతిథి' పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మర్రిగూడ : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న పీజీటీ, టీజీటీ ఆంగ్ల మాధ్యమంలో బోధించడానికి అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.శివస్వరూపరాణి తెలిపారు. బోధనకు పీజీటీ, టీజీటీ తోపాటు బీఈడీ, టెట్ క్వాలిఫై అయి ఉండాలని తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 24న డెమోకు హాజరుకావాలని కోరారు.

సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం

చిట్యాల: రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడంపై ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ చిట్యాల మండలం ఆరెగూడెంలో శనివారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిశాటి మాధవరెడ్డి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ రాచమల్ల జానయ్య, అర్రూరి సునంద యాదయ్య కిశోర్‌కుమార్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

సమష్టిగా నీలగిరిని అభివృద్ధి చేద్దాం

- ఉద్యోగులు బాధ్యతతో పని చేయాలి
- బైపాస్ అలైన్‌మెంట్ ఖరారు కాలేదు
- పాలకవర్గ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : మంత్రి కోమటిరెడ్డి సహకారంతో పాలకవర్గ సభ్యులందరం సమష్టిగా నీలగిరి పట్టణాన్ని సమగ్రాభివృద్ధి చేసుకుందామని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం నీలగిరి మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన పాలకవర్గ సమావేశానికి బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడారు. ఇటీవల ఎన్నికల కోడ్ కారణంగా అభివృద్ధి పనులు ఆగిపోయాయని పేర్కొన్నారు. ఇక నుంచి పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేస్తామని చెప్పారు. రూ. 270 కోట్లతో అమృత్– 2 పనులు ప్రారంభమయ్యాయని, తాగు నీటి పైప్‌లైన్, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని తెలిపారు. వర్షకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ఉద్యోగులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని కోరారు. ఉద్యోగులందరు బాధ్యతతో పనిచేయాలన్నారు. పట్టణాభివృద్ధికి తమతో కలిసి పని చేయలేని వాళ్లు వెళ్లిపోవచ్చని ఒకింత ఘాటుగానే చెప్పారు. గతంలో వీధి లైట్లకు కరెంట్ బిల్లులు నెల, నెలా చెల్లించకపోవడంతో రూ.5.40 కోట్లు బకాయి పడగా తాను చైర్మన్ అయిన తరువాత రూ.2.50 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. నీటి కుళాయి బకాయిలు పేరుకుపోకుండా వసూళ్లు చేయాలని, స్థానిక పన్నులతో జీతాలు తీసుకునే ఉద్యోగులకు దివంగత సీఎం వైఎస్ 010 ద్వారా చెల్లించేందుకు జీఓ తెచ్చారన్నారు. ప్రతి తాగునీటి ట్యాంక్‌కు మూతలు లాక్ సిస్టమ్, గ్రిల్ ఏర్పాటు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విలీన గ్రామాల భివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయిస్తామని తెలిపారు. బీజేపీ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ మాట్లాడుతూ బైపాస్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ప్రతి వార్డుకు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మి మాట్లాడుతూ తన వార్డులో నాళాలు ఎక్కువగా ఉన్నందున కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. శునకాల సమస్య తీవ్రంగా ఉందన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

హైవే అధికారుల శాటిలైట్ సర్వే తర్వాతే..

నల్లగొండకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి అలైన్‌మెంట్ ఖరారు కాలేదని, హైవే అధికారులు శాటిలైట్ సర్వే తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటారని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. సుందరీకరణ పేరుతో పట్టణాన్ని నాశనం చేసిన వారే ప్లాట్లు పోతున్నాయని ప్రజలను రెచ్చగొట్టి లబ్ధిపొందాలని చూస్తున్నారని విమర్శించారు. ఎవరికి అన్యాయం జరుగకుండా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బైపాస్ రోడ్డుపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. కొందరు నాయకులు వ్యక్తిగత విమర్శలు చేయడం రాజకీయ లబ్ధిపొందడానికేనని అన్నారు. అలైన్‌మెంట్ ఖరారు కానిదే వేల మంది ప్లాట్లు పోతున్నాయని తప్పుడు ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు.


బైపాస్ అలైన్‌మెంట్ మార్చాలని పోడియం వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తున్న బీజేపీ కౌన్సిలర్లు

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి


ప్రమాణ స్వీకారం చేస్తున్న విద్యార్థులతో మాన్‌ఫోర్ట్ పాఠశాల సిబ్బంది, సీఐ సత్యనారాయణ

రామగిరి(నల్లగొండ): పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని నల్లగొండ వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ సూచించారు. పట్టణంలోని మాన్‌ఫోర్ట్ సీబీఎస్సీ పాఠశాలలో శనివారం నూతన విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో సీఐ పాల్గొని మాట్లాడారు. డ్రగ్స్ లాంటి హానికరమైన పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. సూర్య హాస్పిటల్ ఎండి పాల్వాయి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలంటే చక్కటి ప్రణాళికతో పాటు ఆలోచన దృక్పథం కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రార్థన గీతం ఆలపించి నూతనంగా ఎంపికైన విద్యార్థి నాయకులు, గ్రూప్ సభ్యులు మార్చ్ ఫాస్ట్ చేసి జెండా ఆవిష్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రెవరెండ్ బాల ఇన్న, కరస్పాండెంట్ రెవరెండ్ బ్రదర్ హృదయ్‌కుమార్‌రెడ్డి, ఆర్థిక సలహాదారుడు రెవరెండ్ బ్రదర్ చాకో, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సన్మానం


కలెక్టర్‌కు బొకే అందజేస్తున్న తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు

నల్లగొండ: కలెక్టర్ సి.నారాయణరెడ్డిని శనివారం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ముజీబుద్దీన్, శ్రీనివాసులు, మంగ్యానాయక్, సందీప్‌రెడ్డి, అమరేందర్‌గౌడ్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాటుపడాలి

- ఎమ్మెల్యే మందుల సామేల్


కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం: కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పాటు పడాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం డైరెక్టర్ కంచుగట్ల సైదులు, మాజీ డైరెక్టర్ జలందర్ రెడ్డితో పాటు 50మంది నాయకులు, కార్యకర్తలు శనివారం తిరుమలగిరి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, వల్లాల మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి సైదులు, పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం డైరెక్టర్లు జాల సైదులు, భిక్షం, ఉపేందర్, దొంగరి నాగరాజు, జంగిలి మారయ్య, పెరుమాండ్ల నరేశ్, జానయ్య, నరేందర్, ఆంజనేయులు, మహేశ్ పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ

కేతేపల్లి: ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని మండల విద్యాధికారి మేకల నాగయ్య అన్నారు. శనివారం కేతేపల్లి మండలంలోని కొండకిందిగూడెం ప్రాథమిక పాఠశాలకు స్థానికుడైన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అల్లి సైదులు కంప్యూటర్‌ను, మాజీ సర్పంచ్ గోలి మంజుల వేణుమాధవరెడ్డి విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం ఎ.రాజేంద్రప్రసాద్, ఇనుపాముల పాఠశాల హెచ్‌ఎం ముషం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు బి.మధు, సమ్మెటి తిరుమలేష్, సత్యనారాయణ, శ్రీధర్, శ్రీనివాస్, సీఆర్‌పీ మహేందర్, మాజీ ఉపసర్పంచ్ పెరిక ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆప్యాయంగా పలకరించి.. గురువులను సన్మానించి..

- సెయింట్ ఆల్ఫోన్సెస్ పాఠశాలను సందర్శించిన ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి
- పాఠశాలలో కలియతిరిగి చిన్ననాటి రోజులను గుర్తుచేసుకున్న ఎంపీ


ఎంపీకి స్వాగతం పలుకుతున్న సెయింట్ ఆల్ఫోన్సెస్ పాఠశాల సిబ్బంది

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని సెయింట్ ఆల్ఫోన్సెస్ పాఠశాలను శనివారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సందర్శించారు. ఎంపీ 2వ తరగతి నుంచి 8వ తరగతి వరకు ఇదే పాఠశాలలో చదువుకున్నారు. తాను చదువుకున్న రోజుల్లో విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను కలిసి ఆప్యాయంగా పలకరించారు. పాఠశాలలో కలియతిరిగి చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ హృదయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుకుని పార్లమెంట్ సభ్యుడిగా ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ముందుగా ఎంపీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాటి గురువులను ఎంపీ సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేథరిన్, గులాం జిలానీ, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ ఉన్నారు.

చెర్వుగట్టులో మాస కల్యాణం

నార్కట్‌పల్లి : మండలంలోని చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం పౌర్ణమి సందర్భంగా మాస కల్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు పోతుల పాటి రామలింగేశ్వర శర్మ, సురేశ్‌శర్మ, సతీష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో..

మండలంలోని గోపలాయపల్లి గ్రామ సమీపంలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం పౌర్ణమి మాస కల్యాణం నిర్వహించారు. పూజ కార్యక్రమంలో దేవా లయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, రాజేశ్వరిదేవి, భక్తులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీలకు సర్టిఫికెట్లు ఇవ్వాలి

చండూరు : శిక్షణ పూర్తి చేసిన ఆర్‌ఎంపీ, పీఎంపీలకు సర్టిఫికెట్లు ఇవ్వాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు దంతూరి సాయిలు అన్నారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పోలగోని రమేష్, నరసింహ, ఎండి బషీరుద్దీన్, రవి, యాదయ్య, దోర్నాల నరసింహ, పురుషోత్తం పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

చిట్యాల: చిట్యాల మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డులో డాక్టర్ రెడ్డీస్ సౌజన్యంతో వీకేఆర్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంపును ఆ వార్డు కౌన్సిలర్ బెల్లి సత్తయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత హెల్త్ క్యాంపులను వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ జగిని భిక్షంరెడ్డి, ఆగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

నల్లగొండ టౌన్ : చెంచు మహిళను నిర్బంధించి అత్యాచారానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో బొల్లు రవీందర్, దండు రవి, యాదగిరి పాల్గొన్నారు.

భూమిని వినియోగంలోకి తీసుకురావాలి

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామంలో ప్రభుత్వ ఆస్పత్రికి గతంలో కేటాయించిన స్థలంలో అదనంగా ఉన్న భూమిని వినియోగంలోకి తీసుకురావాలని ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షురాలు దేశబోయిన స్వరూపానర్సింహ కోరారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలోని ప్రభుత్వ ఆస్పత్రిని శనివారం ఆమె పరిశీలించి మాట్లాడారు.

నేడు చిట్యాలలో ఫ్లైఓవర్ నిర్మాణానికి భూమిపూజ

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం


మాట్లాడుతున్న నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం, చిత్రంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

చిట్యాల: పట్టణంలోని 65వ నంబరు జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణానికి ఆదివారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భూమి పూజ చేయనున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. చిట్యాల మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం ఆయన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. పట్టణంలోని పాల కేంద్రం వద్ద నుంచి ఎస్‌బీఐ బ్యాంకు వరకు ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించనున్నట్లు తెలిపారు. చిట్యాల నుంచి భువనగిరి వరకు నాలుగు లేన్‌ల రోడ్డుగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాల్వల ద్వారా చివరి భూములకు సాగునీటినందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి, ఎస్‌కె. ఇబ్రహీం, మేడిశెట్టి ఉమాశంకర్, పోశబోయిన నర్సింహ, కట్టంగూరి మల్లేష్, పాల శివ, రామిడి శ్రవణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

నకిరేకల్ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చెప్పారు. నకిరేకల్‌లోని జెడ్పీ హైస్కూల్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బడి బాట ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుంతోందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ మేనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్, ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగధర్‌రావు, ఎంఈఓ మేకల నాగయ్య, జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం కోదాటి రాములు, మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, కౌన్సిలర్లు గాజుల సుకన్య, కందాల భిక్షంరెడ్డి, యాసారం లక్ష్మీ వెంకన్న, పన్నాల పావని శ్రీనివాస్‌రెడ్డి, చౌగోని రజిత శ్రీనివాస్, గడ్డం స్వామి పాల్గొన్నారు.

పాలెంలో ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం


బొడ్రాయికి జలాభిషేకం చేస్తున్న మహిళలు

నకిరేకల్ : నకిరేకల్ మండలం పాలెం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట ద్వితీయ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు బొడ్రాయి చుట్టూ తిరిగి జలాభిషేకం చేశారు. హోమాలు నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం, నాగర్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ,ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగధర్‌రావు పాల్గొని పూజలు నిర్వహించారు. వేడుకల్లో పాలెం గ్రామ మాజీ సర్పంచులు ఏళ్ల కవితా విజయ్‌కుమార్, అవుట రవీంద్రమ్మ నర్సయ్య, ఎంపీటీసీ షేక్ యాస్మీన్ నయీం, నోముల గోవిందరాజులు, నాగిళ్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం


కార్మికులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో భాగంగా శనివారం నల్లగొండ పట్టణంలోని శ్రీనగర్ పార్కులో మున్సిపల్ కార్మికులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, క్లబ్ గవర్నర్ శివప్రసాద్, క్లబ్ అధ్యక్షుడు ఎల్‌వీకుమార్, ప్రసాద్, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక


కాంగ్రెస్‌లో చేరిన వారితో ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి

నల్లగొండ: భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి సమక్షంలో పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుభాష్, వేణుగోపాల్‌రెడ్డి, యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వినతి

మునుగోడు: ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో శనివారం మండల విద్యా వనరుల కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా తరగతులు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు మిర్యాల భరత్, యాట గణేష్, వరికుప్పల ముత్యాలు, చేకూరి భిక్షం, సిద్దిక్, రాజు, లింగస్వామి పాల్గొన్నారు.

బోళ్ల వెంకట్‌రెడ్డికి అభినందనలు

కేతేపల్లి: ఎన్‌డీసీఎంఎస్ చైర్మన్‌గా ఎన్నికైన కేతేపల్లి పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డిని శనివారం మండల కాంగ్రెస్ నాయకులు అభినందించారు. జిల్లా కేంద్రం నల్లగొండలో నియామక పత్రం అందుకున్న బోళ్ల వెంకట్‌రెడ్డి శనివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత కేతేపల్లికి చేరుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు కోట పుల్లయ్య, బీరం జాన్‌రెడ్డి, ఎం.కర్ణాకర్‌రెడ్డి, మట్టి సాల్మన్, దాచేపల్లి నాగేశ్వరావు, ఎ.వీరాచారి, ఎం.పరుషయ్యగౌడ్, పాల్గొన్నారు.

సాయి మందిరంలో ఎన్‌డీసీఎంఎస్ చైర్మన్ పూజలు

నకిరేకల్: నాగార్జున జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం (ఎన్‌డీసీఎంఎస్) చైర్మన్‌గా ఎన్నికైన బోళ్ల వెంకట్‌రెడ్డి శనివారం రాత్రి నకిరేకల్‌లోని సాయి మందిరంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వనమా వెంకటేశ్వర్లు, కమిటీ ప్రతినిధులు ఆయనను సత్కరించారు.ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని వెంకట్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, కోశాదికారి ఉప్పల వెంకటరమణ, ప్రతినిధులు బాణాల రాంరెడ్డి, వలిశెట్టి స్వప్న ,దాచేపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.


పూజల్లో పాల్గొన్న బోళ్ల వెంకట్‌రెడ్డి తదితరులు

ప్రజాప్రతినిధులకు సన్మానం



సమావేశంలో ఆలింగనం చేసుకుంటున్న మంత్రి కోమటిరెడ్డి, మండలి చైర్మన్ గుత్తా


నల్లగొండ జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీలతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. మండలి చైర్మన్ గుత్తా, కలెక్టర్, ఎస్పీ తదితరులు


జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులును సన్మానిస్తున్న మంత్రి కోమటిరెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి


భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి


ఎంపీపీలతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. మండలి చైర్మన్ గుత్తా, జెడ్పీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు